**<u>పత్రికా ప్రకటన</u>**

**తేదీ.26-01-2017.**

# <u>గణతంత్ర దినోత్సవంలో కవాతులో ప్రతిభ చూపిన బృందాలకు అభినందనలు</u>

68వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ది.26.01.2017న విజయవాడ నగరం నందు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శ్రీ ఈ.ఎస్.ఎల్.నరసింహన్ గారికి ముఖ్యమంత్రి గారు, రాష్ట్ర మంత్రులు, అధికారులు,రాష్ట్ర డిజిపి శ్రీ ఎన్.సాంబశివరావు ఐపిఎస్ గారు, విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ ఇతర అధికార, అనధికార ప్రముఖులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.

అనంతరం గవర్నర్ గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ జండాకు గౌరవ వందనం సమర్పించి పరేడ్‌ను తిలకించారు. ఈ సందర్భంగా సాయుధ పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేసి, తన సందేశాన్ని అందించారు.

అనంతరం కవాతును ప్రదర్శించి ప్రతిభ చూసిన విభాగాలకు అదే విధంగా ప్రధమ, ద్వితీయ మరియు తృతీయ స్థానాల్లో నిలిచిన శకటాలకు జ్ఞాపికలను అందించి ప్రోత్సహించారు.

**<u>కవాతులో ప్రతిభ చూపిన విభాగాలకు అభినందన :</u>**

ఈ సందర్భంగా లయబద్ధంగా చక్కటి కవాతును ప్రదర్శించి ప్రతిభ చూపిన ఇండియన్ ఆర్మీ సాయుధ దళాల బృందానికి అదే విధంగా భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాన్ని రాష్ట్ర డిజిపి శ్రీ ఎన్.సాంబశివరావు, విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గార్లు రివార్డులు అందించి అభినందించారు.

-- xx --